# సెషన్ - 3

# ప్రస్తుతం బోధనాభ్యసన ప్రక్రియ ఎలా జరుగుతుంది?

## 1. ప్రస్తుతం బోధనాభ్యసన ప్రక్రియ ఎలా జరుగుతుంది?

- సమాచారం మాత్రమే అందిస్తున్నాం. దాన్నే జ్ఞానంగా భావిస్తుండడం.
- పిల్లల భాగస్వామ్యం లేకపోవడం.
- స్వీయ మూల్యాంకనంనకు అవకాశం కలిగించకపోడం.

- మార్కులు, ర్యాంకులే లక్ష్యాంగా బోధన.
- గైడ్‌లు, స్టడి మెటిరీయల్‌పై ఆధార పడటం.
- బట్టీపట్టడం.
- ప్రాజెక్టు పనులకు అవకాశం లేకపోవడం.
- పుస్తకం తెరవక పోవడం.

# ఎలాంటి మార్పులు రావాలి?

- ఉపాధ్యాయుడు సౌకర్య కర్తగా ఉండడం.
- విద్యార్థుల భాగస్వామ్యం పెరగడం.
- ప్రాజెక్టులు జరగడం.
- ఆలోచించడం, ప్రశ్నించడం చేయగలగడం.

- సొంతంగా సమాదానాలు రాయడలగడం.
- వ్యక్తిగత, జట్టు కృత్యాలలో పాల్గోనడం.
- స్వీయ మూల్యాంకనం చేయగలడం.
- మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి. ప్రశ్నలు సొంతంగా రాయడం.

# పాఠ్యబోధన - సోపానాలు

# I. ఉపోద్ఘాతం

1. పలకరింపు :

2. మైండ్ మ్యాపింగ్/ పునశ్చరణ ప్రశ్నలు :

3. పాఠ్యాంశ ప్రకటన :

## II. పాఠ్యాంశం చదువుట తెలియని పదాలు/ భావనలు గుర్తించుట

1. గుర్తించుట :

2. అవగాహన కల్గించుట :

# III. భావనల అవగాహన – చర్చ

1. మాట్లాడించుట : పిల్లలు చదివిన అంశంపై మాట్లాడించుట
2. ప్రశ్నించుట : చదివిన పాఠ్యాంశంపైన, అర్థంకాని అంశాలపైన పిల్లలు ప్రశ్నలు అడుగుట
3. పాఠ్యాంశ భావనలపై అవగాహన ప్రశ్నలు : ఉపాధ్యాయుడు సమకాలీన అంశాలను జోడిస్తూ, పాఠ్యాంశం అవగాహన ప్రశ్నలు / చిత్రం లేదా పటంపై ముందుగా తయారుచేసుకున్న ప్రశ్నలను నల్లబల్లపై రాయుట.

## 4. నైపుణ్యాలను అభ్యాసం చేయుట :

సమాచార నైపుణ్యాలు :

పట నైపుణ్యాలు :

# IV. ఇంటి పని :

ఉపాధ్యాయుడు తరగతి గదిలో చర్చించిన ప్రశ్నలకు / చిత్రాలకు/ పటాలకు/ గ్రాఫ్‌లకు/ పట్టికలకు సంబంధించిన వాటి సమాధానాలను విద్యార్థులను తరగతి గదిలో రాయమనాలి. ఒకవేళ సమయం లేనట్లయితే విద్యార్థులను ఇంటిదగ్గర సమాధానాలు రాసుకు రమ్మనాలి.

# ప్రాజెక్టు పనులు ఎలా నిర్వహించాలి?

- ఏ పాఠానికి చెందిన ప్రాజెక్టును ఆ పాఠ్యాంశం చివర పూర్తి చేయించాలి.
- ప్రాజెక్టును ఎలా పూర్తిచేయాలో విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలి.
- పూర్తి చేసిన ప్రాజెక్టులను ప్రదర్శింప చేయాలి.
- నివేదికలను భద్రపరచాలి.

- ప్రాజెక్టు పూర్తి చేయించడంలో ఉపాధ్యాయుడు తగు సలహాలు, సూచనలతోపాటు గ్రంథాలయ పుస్తకాలు, ఇతర సామగ్రి అందుబాటులోకి వచ్చేలా సహకరించాలి.
- గ్రూపులలో తయారు చేసిన ప్రాజెక్టులలో విద్యార్థులు ప్రతిఒక్కరి వద్ద సొంత నివేదికలు ఉండాలి.
- ప్రాజెక్టు నివేదికలలో ఒకరి నివేదికను మరియొకరు కాపీ కొట్టకుండా చూడాలి.

# ప్రాజెక్టుల స్వభావం

1) వ్యక్తిగత ప్రాజెక్టు

2) గ్రూపు ప్రాజెక్టు

## ఏ ఏ అంశాల ద్వారా ప్రాజెక్టును నిర్వహించాలి?

1) ఇంటర్వ్యూ
2) సమాచార సేకరణ
3) పుస్తక పఠనం
4) పరిశీలనలు
5) ప్రయోగాలు, అన్వేషణలు
6) సృజనాత్మక అంశాలు మరియు నూతన ఆవిష్కరణలు

## ప్రాజెక్టు తయారీ మరియు నిర్వహణ సోపానాలు

- ప్రాజెక్టు పేరు
- ప్రాజెక్టు స్వభావం: వ్యక్తిగత/ జట్టు ప్రాజెక్టు
- పని విభజన (జట్లలో కలిసి ప్రాజెక్టు నిర్వహిస్తున్నప్పుడు)
- ప్రాజెక్టు నిర్వహణ
- సమాచార/దత్తాంశ సేకరణ

- సమాచార నమోదు
- నమోదు చేసిన సమాచార విశ్లేసణ
- విశ్లేషణపై నివేదిక తయారీ
- తరగతి గదిలో నివేదిక ప్రదర్శన – చర్చ
- ప్రాజెక్టు ద్వారా ఏమి నేర్చుకున్నారు – చర్చ

# ఒక నమూనా ప్రాజెక్టు:

పాఠం పేరు:

ప్రాజెక్టు:

కావలసిన సామాగ్రి:

నిర్వహణా విధానం:

**పాఠం పేరు:** భారతదేశం – భౌగోళిక స్వరూపాలు

**ప్రాజెక్టు:** భౌగోళిక అంశాలతో భారతదేశ నమూనాను తయారు చేసి, వివిధ శిఖరాల ఎత్తులలో తేడాలు చూపుతూ, నదులను, అడవులను గుర్తించి విశ్లేషించండి.

## కావలసిన సామాగ్రి:

- అట్లాస్
- భారతదేశ భౌగోళిక అంశాల ఉబ్బెత్తు పటం
- బంకమట్టి, ఇసుక
- థర్మకోల్ షీటు, ఛార్టులు
- భారతదేశ భౌగోళిక అంశాల సమాచారం
- స్కెచ్‌పెన్నులు

## నిర్వహణా విధానం:

- విద్యార్థులు జట్లలో పాల్గొనాలి.
- అట్లాసు సహాయంతో థర్మకోల్ షీటుపై వివిధ ఎత్తులతో భౌగోళిక అంశాల తయారీ.
- యూ ట్యూబ్, గ్రంథాలయ పుస్తకాల నుండి సమాచార సేకరణ.
- చార్టు పై భౌగోళిక అంశాల వివరణ, పట్టికలు.

- ప్రాజెక్టు ప్రణాళిక మొదలుకొని చివరి దాక పాటించిన సోపానాలు, విశ్లేషణలతో నివేదిక తయారీ.
- తరగతి గదిలో నమూనా ప్రదర్శన.
- నివేదిక సమర్పణ
- చర్చ

- సమాచారాన్ని సేకరించడం.
- ప్రాజెక్టులు చేయడం.
- పై వాటిని విద్యార్థులు చేయగలిగితే సొంతంగా సమాదానాలు రాస్తారు. ఉదాహరణకు భారతదేశం భౌగోళిక స్వరూపాలు అనే పాఠంలో మొదటి ప్రశ్నకు సమాదానం ఎలా రాయలో చుద్దాం.

## విద్యార్థులు సమాధానాలు సొంతంగా రాయడం ఎలా?

- పాఠం చదవడం.
- విద్యార్థులు భాగస్వాములు కావడం.
- విషయంపై ప్రశ్నించడం.
- ప్రశ్నలకు ప్రతిస్పందించడం.

1. పశ్చిమాన ఉన్న గుజరాత్ కంటే అరుణాచల్ ప్రదేశ్‌లో సూర్యోదయం రెండు గంటల ముందు అవుతుంది., కానీ, గడియారాలు ఒకే సమయం చూపిస్తాయి. ఎందుకు?


ఒకటవ ప్రశ్న
పూర్వార్ధ గోళం
ప్రామాణిక రేఖాంశం
82½⁰ రేఖాంశం
2 గంటలు
67⁰ రేఖాంశం
97.25⁰ రేఖాంశం
97.25⁰ రేఖాంశం
దేశానికి వర్తించే రేఖ